## ఇతిహద్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**ఎమ్మెల్యే హరీశ్ రావు**

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఇతిహద్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఫౌండేషన్ చేస్తున్న అన్నదానం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం హరీష్ రావు హాజరై మాట్లాడారు. అతిక్ అహ్మద్, ఇతిహద్ ఫౌండేషన్ వారు చాలా పుణ్యమైన పని చేస్తున్నారన్నారు. ఆపదలో అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతోమంది పేదలు వస్తూ ఉంటారని, ఆ పేదలకు కడుపునిండా అన్నం పెట్టే కార్యక్రమాన్ని గత వెయ్యి రోజుల నుంచి అతిక్, ఇతిహద్ ఫౌండేషన్ సభ్యులు నిర్వహిస్తూ చాలా మంచి పని చేస్తున్నారన్నారు. ఇంట్లో పుట్టినరోజు వేడుకలు చేసుకుంటూ, వనరులను ఈ పుణ్యకార్యానికి సమర్పించడం గొప్ప నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఖురాన్, బైబిల్, భగవద్గీత గ్రంథాలు మానవ సేవయే మాధవ సేవ అని చెబుతున్నాయన్నారు. అపదలో ఉన్న వారికి, ఆకలితో ఉన్నవారికి, నిరుపేదలకు సేవ చేయడానికి మించిన సేవ ఇంకొటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

# మెదక్

1

సోమవారం | 18 నవంబర్ 2024 | www.navatelangana.com


## సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే 70.02 శాతం పూర్తి

**తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**



**నవతెలంగాణ-తూప్రాన్ :** తూప్రాన్ డివిజన్ పరిధిలో చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే 70.02 శాతం పూర్తి అయిందని ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలో 374 ఎన్యూమరేటర్‌ల ద్వారా సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జరుగుతుందని, వీరిని 43 మంది సూపర్‌వైజర్‌లు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత తొమ్మిది రోజులలో నుంచి సిబ్బంది నిరంతరాయంగా పనిచేయటం వలన 70 శాతం కుటుంబాల సర్వే ఇప్పటికే పూర్తి అయిందన్నారు. గడువు లోపల 100 శాతం పూర్తి అవుతుందని ఆర్డీవో తెలిపారు. నార్సింగి మండలం 78.32 శాతం పూర్తిచేసుకుని డివిజన్లో మొదటి స్థానంలో ఉందని నార్సింగి తహసీల్దార్, ఎంపిడిఓ లను ఆర్డీవో అభినందించారు. రెండవ స్థానంలో చేగుంట మండలం 74.38,3వ తూప్రాన్ మున్సిపాలిటీ 71.80, మనోహరాబాద్ మండలం 71.40, తూప్రాన్ మండలం 72.57, మాసాయిపేట్ మండలం 65.87, వెల్దుర్తి మండలం 57.90, కుటుంబాల సర్వేను పూర్తి చేసినట్లు ఆర్డీవో తెలిపారు.

## అభివృద్ధి పనులకు నేడు మంత్రి శంకుస్థాపన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని 7 ,11, 13 ,17,19, 20వ వవార్డులలో సోమవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హుస్నాబాద్ పట్టణంలో శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు.

## అప్పుల బాధతో చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-వెల్దుర్తి



(ఫైల్)

అప్పుల బాధ తాళలేక చెరువులో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేట్ మండలం కొప్పుల పల్లి గ్రామానికి చెందిన గంట్యాల చంద్రమ్మ చిన్న కొడుకు ప్రభాకర్ తూప్రాన్‌లో ప్రింటింగ్ ఫ్లెక్సీ పనిచేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ప్రింటింగ్ ప్రెస్ గిరాకి లేక చేసిన అప్పులు తీర్చలేక మొఖం చాటేస్తూ కొన్నాళ్ళ రామాయంపేటలో ప్రింటింగ్ ప్రెస్‌లో దినసరి వేతనంగా పనిచేశాడు. తూప్రాన్‌లో సొంతగా ప్రింటింగ్ ప్రెస్ పెట్టి దర్జాగా బతికిన ప్రభాకర్ వ్యాపారం సక్రమంగా నడవక పోవడంతో, చేసిన అప్పులు తీర్చలేక బాధ పడుతుండేవాడు. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు ఎక్కువై తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రింటింగ్ ఫ్లెక్సీ దురాణానికి వెళుతున్నట్లు వాళ్ళ అమ్మకు చెప్పి వెళ్లిపోయాడు. శుక్రవారం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఫోన్ చేస్తే కలవక పోవడంతో కుటుంబ సభ్యులు కలవరపడ్డారు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోయింది. శనివారం కొప్పులపల్లి గ్రామ శివారులో ఊర చెరువులో ఓ వ్యక్తి నీట మునిగి చనిపోయి ఉన్నాడని ఆ నోట, ఈ నోట విన్న తల్లి చంద్రమ్మ వెళ్లి చూడగా ప్రభాకర్ శవంగా గుర్తించి బోరున విలపించారు. మృతుడి తల్లి చంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవ పంచనామ నిర్వహిస్తుండగా మృతుని వద్ద సుసైడ్ నోట్ లభించింది. అప్పులు ఇచ్చిన వారి వత్తిడి తట్టుకోలేకనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సుసైడ్ నోట్‌లో రాసి ఉంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు పోలీసులు తెలిపారు.


## పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షించారు. టిజిపిఎస్సి నిబంధనలను పాటిస్తూ తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పర్యవేక్షించి అభ్యర్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 19 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 3 సబ్జెక్ట్‌ల్లో పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే 18వ తేదీన ఉదయం ఒకపరీక్ష ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆదివారం 5,867 అభ్యర్థులకుగాను ఆదివారం ఉదయం 54.32 శాతంగా 3,187 మంది అభ్యర్థులు హాజరుకాగా, 2,680 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం 54.27 శాతంగా 3,184 హాజరు కాగా 2,683 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మహా పడి పూజ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో సన్‌రైస్ ఆసుపత్రి ఎండి. డాక్టర్ స్వామి గౌడ్, సంతోష్ గౌడ్ గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం ఆదివారం ఆస్పత్రి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ప్రదీప్ నంబూద్రి వైదిక నిర్వహణలో శబరిమలలో జరిగే విధంగా తాంత్రిక రీతిలో స్వామివారి పూజా కార్యక్రమాన్ని జరిపించారు. జంగి రెడ్డి భజన బృందం పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, శంకర్ పల్లి నుంచి గురుస్వాములు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# రాజకీయంలో గుండాయిజం.. రౌడీయిజం నడవదు

- నియోజకవర్గంలో సుమారుగా 4 వేల ఇందిరమ్మ ఇండ్లు
- జోగిపేటలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ- జోగిపేట

రాజకీయంలో గుండాయిజం.. రౌడీయిజం నడవదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని జోగిపేటలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సభలో ఆయన మాట్లాడారు. గత పది ఏళ్లలో రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకుపోయిందని, రూ.50 వేలకోట్ల అప్పు తీర్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వమన్నారు. 10 నెలలు కాకుండానే కాంగ్రెస్ ప్రభుత్వంపై కొందరు కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ శ్రేణులు సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అరవై సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో తెలంగాణ కల సాకారమైందని అన్నారు. తెలంగాణ వస్తె అద్భుతాలు జరుగుతాయన్నారు. స్వయం పాలన సంక్షేమం, సంపూర్ణంగా అందుతుందనీ, ముఖ్యమైనది స్వేచ్ఛ, ప్రశ్నించే తత్వం ప్రజలు ఆశించారు కానీ అది జరగలేదన్నారు. తొమ్మిది సంవ్సరాలలో నిరంకుశ పాలన కొనసాగిందన్నారు. ఆ నాడు తెలంగాణ కళ సాకారం చేసింది తెలంగాణ తల్లి సోనియమ్మ అని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజా పద్ధతిలో మార్పు ప్రజలు తీసుకువచ్చారనీ, దానికనుగుణంగా కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ అంటే గుర్తుకు వచ్చేది మహా నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని, ఆరు గ్యారెంటీలు ఆర్టీసీ మహిళల ఫ్రీ బస్సు ఆరోగ్య శ్రీ ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని తెలిపారు. 1360 శస్త్ర చికిత్సలకు 62 శాతం పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వాని దన్నారు. ఖచ్చితంగా రైతుల ఋణమాఫీ పూర్తి చేస్తామన్నారు. ఆనాడు పేదవాళ్లకు ఇళ్ల ఇచ్చింది ఇందిరమ్మ అని, ఇప్పుడు ప్రతి నియోజకవర్గాన్నికి మూడు నుంచి నాలుగు వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయబోతున్నా మన్నారు. గత పదేళ్లలో డైట్ చార్జీలు పెరగలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలనలో 60 శాతం డైట్ చార్జీలు పెరిగాయన్నారు. అందోలు ప్రాంతానికి రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ. 60 కోట్లతో మల్టి స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించబోతున్నామన్నారు. 110 కోట్లతో రాజశేఖర్ రెడ్డితో సింగూరు కాల్వ పనులు చేపట్టామని, ఇప్పుడు సింగూరు కాలువకు రూ .168 కోట్లతో సిమెంట్ కాంక్రీట్ పనులు చేపట్టనున్నామ న్నారు.కాళేశ్వరం అని చెప్పి గత ప్రభుత్వం లక్షల కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు.



కాళేశ్వరం ప్రాజెక్టు కింద 32 వేల ఎకరాలు 2013 చట్టాన్ని అమలు చేయకుండా పోలీస్ జులుంతో రైతులను ఇబ్బంది పెడితే ..న్యాయస్థానం ఆశ్రయించి కేసు గెలిచామన్నారు. పోరాటం చేసి హక్కులు సాధించుకున్న ఘనత మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రైతులదన్నారు. ప్రజాపాలన ఏర్పడి పదకొండు మాసాలు కాకున్నా బీఆర్ఎస్ నేతలు హింసకు పాల్పడుతున్నారన్నారు. కలెక్టర్‌పై దాడులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజకీయంలో గుండాయిజం రౌడీయిజం నడవదని, వారు డిల్లీ వెళ్లి రాజకీయం చేస్తున్నారన్నారు. .

మన ప్రాంత ప్రీతి మనకు ఉండాలి. మన ప్రాంతాన్ని కాపాడుకుందాం. ఆరు మాసాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చాలా మార్పులు తెస్తుందనీ, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. సంగారెడ్డి జిల్లాకు మూడు కోట్ల రూపాయలు పావుల వడ్డీ రుణాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.రైతు బంధును రైతు భరోసా రీతిలో జవాబుదారీతనంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ రాష్ట్ర చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, మదన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో పాండు, మాజీ మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, డాకూరి శంకర్, రేఖ ప్రవీణ్, చందర్, దుర్గేష్, హరికృష్ణ గౌడ్, తహసిల్దార్ విష్ణు సాగర్, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, కమిషనర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- ఆహ్వాన సంఘం చైర్మెన్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- మహాసభల కరపత్రం విడుదల

నవతెలంగాణ-సంగారెడ్డి

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం చైర్మెన్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో మహాసభల ప్రచార కరపత్రాన్ని ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లడుతూ.. కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలకు ఎర్రజెండా నాయకత్వం వహించిందన్నారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యా మ్నాయ విధానాలతో పనిచేస్తున్న సీపీఐఎం రాజకీయ విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మహాసభల జయప్రదం కోసం అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుటామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయ రాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు పి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కార్తీకమాసం వనభోజనాలతో సత్సంబంధాలు

నవతెలంగాణ-పటాన్ చెరు

- ప్రసంగించిన పలువురు వక్తలు
- బిసి వెలిమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీకమాసం వనభోజనాలు

కార్తీకమాసం వనభోజనాలతో అందరి మధ్య ప్రేమ భావాలతో సత్సంబంధాలు ఏర్పడతాయని ఐటి రామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట, సీఐ రామనాయుడు,కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ నాగరాజ్‌లు పేర్కొన్నారు. బిసి వెలిమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రాపురం పట్టణం బీహెచ్ఈఎల్ జూనియర్ కాలేజీ ఆవరణలో కార్తీకమాసం వనభోజనాలు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కీలపర్తి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వన భోజనాల కార్యక్రమానికి బిసి వెలిమ సంఘం పెద్దలు ఏగిరెడ్డి పాపారావు, గురు అప్పారావు, దత్తి కృష్ణమూర్తి, ఐటి రామయ్య ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్, సీఐ రామనాయుడు, కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ నాగరాజ్, ప్రముఖులు ప్రముఖ టీవీ సీరియల్ నటుడు దత్తి రాజేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు చిన్నారుల విజేతలకు బహుమతులు అందజేశారు. సుమారు 2000 మంది వెలిమ కులస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కార్తీక మాసం వన భోజనాలు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వనభోజనాల సందర్భంగా ప్రతి ఒక్కరు కలుసుకొని, వారి వారి యోగక్షేమాలు తెలుసుకో వడంతో పాటు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉంటూ బిసి వెలిమ సంక్షేమ సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెలిమ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొగ్గా అప్పలనాయుడు, ఉపాధ్యక్షుడు వంగపండు దుర్గారామ్, ట్రెజరర్ జగదీష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఔటర్‌పై రెండు కార్లు ఢీ పలువురికి గాయాలు

**చిన్నారికి తీవ్ర గాయాలు**

నవతెలంగాణ-పటాన్‌చెరు



అవుటర్ రింగ్ రోడ్డుపై రెండు కార్లు ఢీకొన్న ఘటనలో పలువురికి గాయాలు కాగా చిన్నారికి తీవ్ర గాయాలైయ్యాయి. 108 మెడికల్ టెక్నీషియన్ ప్రశాంత్. పైలట్ పండరీల కథనం మేరకు ఆదివారం ఉదయం కొడంగల్‌కు చెందిన లాలయ్య భార్య పిల్లలతో సంగారెడ్డి వైపు వస్తుండగా మండలంలోని కర్దనూర్ సమీపంలో వెనకాల నుంచి గుర్తుతెలియని కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న లాలయ్యతో పాటు భార్య శాంతి ఇద్దరు పిల్లలు స్వల్ప గాయాలతో బయటపడగా జోష్న 6) తలకు తీవ్ర గాయం కావడంతో పాటు కుడి చెయ్యి విరిగిపోయింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఢీ కొట్టిన కారు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. బీడీఎల్ భానూర్ పోలీసులను వివరాలను అడగగా ఎవరు ఫిర్యాదు చేయలేదన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారణపై మండిపాటు
- పజలకిచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలని హెచ్చరిక
- హామీలను విస్మరిస్తే ప్రజా పోరాటాలు నిర్మిస్తామని సూచన




నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా నేనని, పోరాటాలతోనే ప్రజలకు హక్కులు సిద్ధించాయని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం)3వ మండల మహాసభకు ఆమదాల మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ప్రజలకు పాలకులు ఇచ్చిన హామీల అమలుకు రాబోయే రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలిచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ వైఫల్యం చెందారని అసహనం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వం నత్తనడకన కొనుగోళ్ల చేయడం, ఆంక్షలతో కోతలు విధించడం రైతులను మోసం చేయడమేనని సూచించారు. కేంద్రంలోని బీజేపీ మతోన్మాదంతో ప్రజల మధ్య చిచ్చు రేపుతోందని, లౌకిక వాదానికి, దేశ ప్రయోజనాలకు విఘాతమేనని హెచ్చరించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను, ప్రజాస్వామ్యంపై దాడికి ఊతం పోసి ధ్వంసం చేయడమేనన్నారు. కార్పొరేట్ సంస్థలకనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను హరిస్తూ పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతోందని కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముందని సూచించారు. పోరాటాలతో సాధించుకున్న కార్మికుల చట్టాలను పరిరక్షిం చుకోవాల్సిన అవశ్యకత ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటీకరణ, మతోన్మాద, సరళీకృత ఆర్థిక విధానాలు, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాల యాపన చేయకుండా ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీల ను చిత్తశుద్ధితో పూర్తిగా అమలు చేయాలని సూచిం చారు. లేని పక్షంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్, మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, బొమ్మిడి సాయికృష్ణ, సంగ ఎల్లయ్య, బోనగిరి లింగం, బండి చంద్రయ్య, మద్ది మల్లేశం, బోనగిరి ప్రభాకర్, దుగ్యాని తిరుపతి, సత్తయ్య రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్‌తో పటాన్‌చెరులో కలకలం

**తెల్లవారుజామున ముసలావిడ మెడలో నుంచి పుస్తెలతాడు లాక్కెళ్ళిన దుండగులు**

**సీసీ ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలతో గాలింపు**

**క్రైమ్ సీఐ రాజు**

నవతెలంగాణ-పటాన్‌చెరు





తెల్లవారుజామున తులసీ కోటకు పూజలు చేస్తున్న ముసలావిడ మెడలో నుంచి బైక్ పై వచ్చిన దుండగులు పుస్తెలతాడును లాకెళ్ళినా ఘటన పటాన్‌చెరు పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున కలకలం రేపింది. క్రైమ్ సీఐ రాజు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన శ్రీపాద సోమలక్ష్మి (75) తెల్లవారుజామున 5:30 గంటల సమయంలో ఇంటి ముందున్న తులసి కోటకు పూజలు చేసి ఇంట్లోకి వెళ్లే సమయంలో బైకు పైన ఇద్దరు దుండగులు రాగా హెల్మెట్ ధరించి ఉన్న బైకరు కొంత దూరంగా ఉండగా మరొకతను మాస్క్ పెట్టుకుని వచ్చి ముసలావిడ మెడలో ఉన్న నాలుగు తులాల పుస్తెల తాడును లాగగా కింద పడిపోయింది. మెడలో ఉన్న పుస్తెలతాడును లాక్కొని బైకుపై ఇద్దరు దుండగులు పరారయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సోమలక్ష్మి కుమారుడు శ్రీపాద శ్రీధర్‌చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు, స్నాచింగ్‌కు పాల్పడ్డ దృశ్యాలు, సీసీ ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక పోలీస్ బలగాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు క్రైమ్ సిఐ బి రాజు తెలిపారు.

## కడుపు నొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-మర్కుక్



కడుపు నొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ ఖాన్ పల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.మర్కుక్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని యూసుఫ్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన సోను బాయి (22) కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఊరి వేసుకుని మృతి చెందిన్నట్లు మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపారు. మృతురాలి తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను మర్కుక్ తహసీల్దారు ఆరిఫా, మర్కుక్ ఎస్ఐ రవీందర్, మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్‌లు పరామర్శించారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
సోమవారం | 18 నవంబర్ 2024 | www.navatelangana.com

## గుంతల రోడ్లతో ఇబ్బందులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చాల్కి-చీకుర్తి రత్నాపూర్ మల్గి, రేజింతల్ - సిద్ధి వినాయక ఆలయం, బీదర్ - జహీరాబాద్, మెటల్‌కుంట-కల్‌బెమల్ గ్రామాల ప్రధాన రోడ్లు అధ్వానంగా మారి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్లపై ప్రయాణాలు చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ గుంతల మయంగా ప్రమాదంగా మారాయన్నారు. ఆ రోడ్లకు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి.. రోడ్లు బాగు చేయాలని స్థానికులు కోరతున్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

పట్టణంలోని సిద్దాపూర్ కాలనీ ఆరో వార్డు కృష్ణనగర్ కాలనీకి చెందిన కీర్పల్‌సింగ్ కుమారుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ గుండు రవి టీజీఐఐసి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆమె స్పందించి ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఎల్‌ఓసీని మంజూరు చేయించి.. బాధిత కుటుంబానికి ఆదివారం అందేశారు. ఎల్‌ఓసి రావడానికి కృషిచేసిన వార్డు కౌన్సిలర్ గుండు రవికి, నిర్మల జగ్గారెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్..

- అసలు నిందితులను వదిలి.. అమాయకుల అరెస్టు
- కలెక్టర్‌పై దాడి చేసింది బీఆర్ఎస్ వారే..
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు
- రేవంత్‌రెడ్డికి, కేసీఆర్ కుటుంబానికి వ్యాపార సంబంధాలు ఉన్నాయని నిరూపిస్తా..
- కేటీఆర్ రాజకీయాల నుంచి తప్పకుంటారా అని సవాల్



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని.. అసలైన నిందితులను వదిలేసి అమాయకులను అరెస్టు చేస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బీజేపీ కార్యకర్త వివాహానికి ఆదివారం సంగారెడ్డి వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'లగచర్లలో కలెక్టర్ అధికారులపై దాడులు చేసింది బీఆర్ఎస్‌కు వారేనని, కేసీఆర్ కొడుకు కేటీఆర్ ఉన్నాడని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దాడి ఘటనపై కలెక్టర్ ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందజేశారన్నారు. కానీ ప్రభుత్వం ఆ నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదన్నారు. కేటీఆర్ ఢిల్లీ పోయి హైకమాండ్‌ను కలిశారని.. అందుకే కేసు మాఫీ అయిందన్నారు. లగచర్ల ఫార్మాసిటీకి బీజేపీ వ్యతిరేకం కాదని.. రైతులకు అన్యాయం జరుగకుండా రైతులను ఒప్పించి, రైతులకు న్యాయం చేసి ఫార్మాసిటీ కట్టుకోవాలన్నారు. రైతులకు న్యాయం చేయకుండా దౌర్జన్యంగా కడుతామంటే ఇది రాజరిక పాలన అని ప్రశ్నించారు. 'కలెక్టర్ మీద దాడి చేయడం తప్పు, బీఆర్ఎస్ వాళ్ల దాడి చేసిందని ప్రభుత్వం చెప్పింది. ఇందులో కేసీఆర్ కొడుకున్నడని ప్రభుత్వం చెప్పింది. ఈ దాడిలో కుట్ర జరిగిందని కలెక్టర్ రిపోర్టు ఇచ్చారు. ఈ రిపోర్ట్‌ను బయట పెట్టడం లేదంటే ప్రభుత్వం చేతగాని తనం' అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ కుటుంబానికి రేవంత్ కుటుంబానికి వ్యాపార పరంగా సంబంధాలు ఉన్నాయని.. వాటిని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటారా అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. మూసి ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదన్నారు. నష్టపోతున్న నిరుపేదలకు న్యాయం చేయాలన్నారు. ఒడ్లు కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. సంగారెడ్డి బీజేపీ సభ్యత్వంలో ముందుందని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిని అభినందించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, చంద్రశేఖర్, పోచారం రాములు, కుమార్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సంతకం ఫోర్జరీ

### ఐదుగురు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-రామచంద్రాపురం

కలెక్టర్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌ఓసి తయారుచేసిన ఐదుగురు నిందితులను కొల్లూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని కొల్లూరు గ్రామంలో గల సర్వే నంబర్ 191లో 2 ఎకరాలు బాలయ్య అనే వ్యక్తికి స్వాతంత్ర సమరయోధుల పేరుమీద భూమిని కేటాయించారని.. వారి కొడుకులు వీరేశం, సంతోష్, నాగరాజు, రాములు, సుధాకర్ అనే వ్యక్తులు భూమిని విక్రయించేందుకు ప్రయత్నాలు చేపట్టారు. అందులో భాగంగా భూమిని విక్రయించాలంటే దానికి ఎన్‌ఓసి కావాలని కొంతమంది దళారులతో కలిసి కొద్దిరోజుల క్రితం కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌ఓసి తయారు చేశారు. ఆ ఎన్‌ఓసి రామచంద్రాపురం తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డికి చేరింది. వెంటనే తహసిల్దార్ కొల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని నిందితులను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.



## పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-మనూర్

మండల కేంద్రంలో మనూర్ మాజీ ఎంపీటీసీ తనయుడు సిద్దార్థ్ రెడ్డి వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఖేడ్ ఎమ్మెల్యే డా.పి.సంజీవ్‌రెడ్డితో పాటు ప్రముఖ నాయకులు నగేష్ శెట్కార్, చంద్రశేఖర్ రెడ్డి, ఆనంద్ స్వరూప్ శెట్కార్, రాకేష్ శెట్కార్, కె.శ్రీనివాస్, దిగంబర్ రెడ్డి తదితరులు పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## రోడ్డు బాగు చేయాలని ధర్నా..

నవతెలంగాణ-రాయికోడ్

రోడ్డు బాగు చేయాలని డిమాండ్ చేస్తూ.. మండల పరిధిలోని సిరూర్ గ్రామ ప్రజలు ఆదివారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అల్లాదుర్గం మెటల్‌కుంట రోడ్డు పనులు ప్రారంభించి ఏడాది గడుస్తున్నా.. ఇప్పటివరకు పనులు పూర్తికాలేదన్నారు. దాంతో ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది ప్రమాదాల బారిన పడి.. గాయాలపాలయ్యారన్నారు. భారీ వాహనాలు ఈ రోడ్డుగుండా వెళ్లడంతో.. పెద్ద ఎత్తున దుమ్ము ఇండ్లల్లోకి వచ్చి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, నాయకులు స్పందించి త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## టీపీటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కొత్త కమిటీ ఎన్నిక




నవతెలంగాణ-సంగారెడ్డి

టీపీటీఎఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించారు. సమావేశ అనంతరం 2024-26గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్‌కుమార్, ఎన్నికల అధికారిగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్‌లు పాల్గొన్నారు. తెలంగాణ ప్రొగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటి జిల్లా అధ్యక్షులుగా యం. సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనుముల రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులుగా బిచ్చయ్య, జనార్ధన్ రెడ్డి, నాజర్ పటేల్, మర్రి ప్రశాంతి, విజయ్ భాస్కర్, మల్లికార్జున్, గోవింద్, బాబూరావు, విఠల్, జిల్లా కార్యదర్శులతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## మునిపల్లి విద్యుత్ శాఖ ఏఈగా సంతోష్

నవతెలంగాణ-మునిపల్లి

మండల విద్యుత్ శాఖ ఏఈగా సంతోష్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఆ శాఖ ఏఈగా పనిచేసిన ప్రశాంత్ సంగారెడ్డికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో సదాశివపేట ఏడిఏ కార్యాలయంలో పనిచేసిన సంతోష్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఏఈ సంతోష్‌కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## హజ్రత్ గౌస్ అజామ్ దర్గా ఉత్సవాల్లో చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో హజ్రత్ గౌస్ అజామ్ దస్తగిర్ దర్గాలో గ్యార్మి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు,గౌస్, ఫాసీల్, ఖాధీర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ విద్యార్థుల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-ఝరాసంగం

ఎస్సీ, ఎస్టీ, బిసి, విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్ సాంఘిక సంక్షేమ సహాయ అధికారి చంద శ్రీనివాస్ అన్నారు. ఝరాసంగం ఎస్సీ బాలికల వసతి గృహ సముదాయంలో మార్పు కార్యక్రమానికి ఆదివారం ఆయన హాజరయ్యారు. గతంలో కేంద్ర విద్యాలయంగా కొనసాగిన పాఠశాల సముదాయం ఖాళీ కావడంతో ప్రభుత్వం ఎస్సీ బాలికల వసతి గృహానికి కేటాయించింది. దాంతో ఆదివారం నూతన భవనంలోకి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రవేశించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్, బీఆర్ఎస్, మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, వెంకటేశం, మాజీ సర్పంచులు జగదీశ్వర్, రుద్రప్ప పాటిల్, నాయకులు నరసింహులు, హాస్టల్ వార్డెన్లు చంద్రమ్మ వెంకటేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-జహీరాబాద్



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని విద్యుత్ శాఖ ఏఈ మహేష్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని హరిణ స్పోర్ట్స్ జోన్లో ఆదివారం నిర్వహించిన బ్యాట్మింటన్ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ ప్రాంతంలో ఎంతో మంది యువతీ యువకులు బ్యాట్మింటన్ నేర్చుకునేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. అలాంటివరికి ఈ విధమైన పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. స్థానిక యువతీయువకులతో పాటు ఉద్యోగస్తులు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారు వారానికి ఒకసారి సెలవు రోజుల్లో పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబర్చి ఎంతోమందికి ఉత్సాహం నింపారన్నారు. మొదటి బహుమతి ఫెరోస్, సునీల్‌లకు రెండో బహుమతి పవన్ అభిషేక్‌లకు మూడో బహుమతి దుర్గాప్రసాద్, హనుమంతులకు ఆర్గనైజర్ నిఖిల్ మహమ్మద్ ఇక్బాల్ డాక్టర్ సంతోష్‌లతో కలిసి పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శివ,జాన్,నవీన్,రియాజ్‌తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలను బలపర్చండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలకు విరాళాలివ్వాలి
- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య




నవతెలంగాణ-పటాన్‌చెరు

జనవరి 25 నుంచి 28 వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రామిక భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గత 10 ఏండ్లుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక, వ్యవసారంగాలను దివాలా తీశాయన్నారు. విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షల మారిందన్నారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయన్నారు. ప్రజలు చెమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆదాని లాంటి బడా కార్పోరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కారుచౌకగా అమ్మేస్తున్నదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులపై, రాష్ట్రాల హక్కులపై, రాజ్యాంగంపై దాడి జరుగుతున్నదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ రంగ రక్షణ కోసం సీపీఐ(ఎం) ఉద్యమిస్తున్నదన్నారు. అలాగే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. హామీల అమలుకోసం సీపీఐ(ఎం) పోరాడుతసందని తెలిపారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. సంగారెడ్డి జిల్లాలో సింగూర్ జలాలు సాగు, తాగుకు ఇవ్వాలని, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం) పోరాడిందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెతుకుసీమ పోరుబాట పేరుతో పాదయాత్ర నిర్వహించినట్లు, మెట్రో రైలు మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడగించాలని పటాన్‌చెరు నుండి సంగారెడ్డి వరకు పాదయాత్ర నిర్వహించిందన్నారు. విద్యా వైద్యం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కాలుష్యం, రోడ్లు, నిమ్స్, భూములు కోల్పోయి నిర్వాసితుల రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, రైతాంగ, కార్మిక సమస్యలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం పోరాడుతూ ముందుకు సాగుతున్నదన్నారు. ఈ నేపథ్యంలో సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ గౌడ్, రాజశేఖర్,సుజీత్,కిరణ్,రాజు, మెగరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ రూ.6000కు పెంచాలి

- కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలి
- నవంబర్ 25న కలెక్టర్ కార్యాలయం ముట్టడి
- డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్

నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని నవంబర్ 20నుంచి డిసెంబర్ 9వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేస్తామని, డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ నిర్వహిసున్నామని ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి యం.అడివయ్య తెలిపారు. ఎన్‌పిఆర్‌డి సంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు యం.బస్వారాజు అధ్యక్షతన ఆన్లైన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, దాన్ని ఎందుకు అమలు చేయడం లేద న్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాలో వికలాంగుల శాఖలో ఉద్యో గులను నియమించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియా మకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్స్ను బలోపేతం చేసి అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ లో 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయినా వారికి సర్టిఫికెట్స్ పునరుద్దరించాలన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.మాణిక్, జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి మల్లేశం,కోశాధికారి బుక్క ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు సాయమ్మ, లలిత, జయలక్ష్మి, రాంచందర్, సహాయ కార్యదర్శులు నాగయ్య, ప్రకాష్ రావు, అశ్వక్,సంగమేష్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## 7న మల్గి జాతర ప్రారంభం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మల్గి గ్రామంలో వచ్చే నెల 7 నుంచి 15 తేదీ వరకు మల్లన్న జాతర మహోత్సవాలు నిర్వహించనున్నట్టు తాజా మాజీ సర్పంచ్ మారుతి యాదవ్ తెలిపారు. ఈ జాతర ఏర్పాట్లపై గ్రామస్తులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 7 తేదీ (శనివారం) ఉదయం అభిషేకం, భజన, నిత్య అన్నదానం, 14న బోనాలు, 15 పల్లకి సేవ ఊరేగింపు ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భూమారెడ్డి, బడక రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనుల్లో అలసత్వం

- వ్యర్థాలు రోడ్ల పైనే వదిలేయడంతో ప్రమాదాలు
- అధికారులపై ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆగ్రహం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మిషన్ భగీరథ పేరుతో రోడ్లన్నీ తవ్వేసి రోడ్లపైనే వ్యర్థాలు వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో కలిసి లక్ష్మీనగర్‌లో ఆదివారం పర్యటించారు. గత మూడు నెలల నుంచి మిషన్ భగీరథ పేరుతో లక్ష్మీనగర్‌లో రోడ్లన్నీ తవ్వేశారని తవ్విన తర్వాత రోడ్లపైన రోడ్డుకు సంబంధించిన వ్యర్థాలను అలాగే వదిలేశారన్నారు. దాంతో స్థానికులు, విధులుకు వెళ్లే కార్మికులకు ప్రమాదాల బారిన పడుతున్నారని.. అయిన ప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఉండటంతో బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్మెన్ కావడంతో అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. నిజానికి ఇక్కడ ఇంటి పన్నులు సైతం ఎక్కువగా ఉందని, లక్ష్మి నగర్ పట్ల చిన్నచూపు చూస్తు అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టడం లేదని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు ఇంత జరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. మిషన్ భగీ రథ ఏఈ శ్రీనివాస్‌తో ఫోన్లో మాట్లాడారు.రెండు రోజుల్లో రోడ్డు పైన ఉన్న వ్యర్థాలను తొలిగిస్తామని హామీ ఇచ్చి.. మిషన్ భగీరథ వర్క్ ఇన్‌స్పెక్టర్ కౌశిక్‌ను అక్కడికి పంపించా రు. ఈ కార్యక్రమంలో పాండు, గోపి, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ చూడొద్దన్నందుకు బాలిక ఆత్మహత్య




నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మొబైల్ ఫోన్ చూడొద్దని తల్లి మందలించడంతో మనస్తాపం చెంది ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన బొల్లారంలోని వినాయక నగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం వినాయకనగర్‌కు చెందిన మన్నూసింగ్, పింకీ దేవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు. చిన్న కుమార్తె జియా కుమారి(14) 8వ తరగతి చదువుతోంది. శనివారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో జియా కుమారి మొబైల్ ఫోన్‌లో ఆడుతుండగా.. ఆమె తల్లి మొబైల్ లాక్కుంది. ఫోన్ చూడొద్దని మందలించింది. దాంతో మనస్తాపం చెందిన ఆ బాలిక.. బెడ్ రూంలోకి వెళ్లి ఉరేసుకున్నది. గదిలోకి వెళ్లిన కూతురు బయటికి రాకపోవడంతో.. అనుమానంతో ఆమె తల్లి కిటికీలు తెరచి చూడగా ఉరేసుకుని కనిపించింది. వెంటనే ఆ బాలికను ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ రాత్రి తొమ్మిదిన్నర గంటలకు మృతి చెందింది. బాలిక తండ్రి మన్నూ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాములు తెలిపారు.



## రెండు నెలలుగా అందని వేతనాలు

- పస్తుల్లో పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని గొర్రెకల్ గ్రామంలో పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులకు రెండు నెలలు దాటినా వేతనాలు అందలేదు. దాంతో ఆ కార్మికుల కుటుంబాలు పస్తులతో కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొన్నది. గొర్రెకల్‌లో ముగ్గురు పారిశుధ్య కార్మికులు, ఒక వాటర్ మ్యాన్, పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్లు నిత్యం పనులు చేస్తున్నారు. అయితే వారికి గత రెండు నెలలుగా వేతనాలు రాలేదు. దాంతో కుటుంబ పోషణ భారంగా మారుతున్నదని.. వెంటనే వేతనా లు ఇవ్వాలని స్థానిక కార్యదర్శితోపాటు, ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు విన్నవించారు. అయినప్పటికీ వారికి వేతనాలు రాలేదు. కుటుంబ పోషణ కోసం అప్పులు చేశామని.. ఆ అప్పులు కూడా కుప్పలుగా పేరుకుపోతున్నాయని ఆ కార్మికులు వాపోతున్నారు. పొరపాటున అనారోగ్యానికి గురైతే ఆసుపత్రికి కూడా వెళలేని దుస్థితి నెలకొన్నదని వాపోతున్నారు.వేతనాల గురించి కార్యదర్శిని అడగ్గా.. నిధుల లేమి ఉన్నదని, చెత్త తీసుకుళ్లే ట్రాక్టర్‌కు తన సొంత డబ్బులతో డీజీల్ తెప్పిస్తున్నట్టు చెప్తున్నాడని కార్మికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయించాలని కోరుతున్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

రజకులను వెంటనే ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రజకుల ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 56/ 1984లో తీసుకువచ్చిన ఆర్డినెన్సును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధ్యయనం చేసి మిగతా 11 రాష్ట్రాల్లో ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా ఆర్డినెన్సను తీసుకురావాలన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కులవృత్తిగా ధోబి పనులను చేస్తున్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. 2016 డిసెంబర్ 26న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రజకుల అంశాన్ని నాడు అసెంబ్లీలో లేవనెత్తారని.. కానీ నేడు నోరు కూడా మెదపడం లేదన్నారు. బీజేపీ, టీడీపీ పార్టీలు కూడా ఎన్నికలప్పుడు హామీలు ఇస్తూ.. అనంతరం వాటిని పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి.. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలన్నారు. లేనియెడల మరోఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక కుల రిజర్వేషన్ సమితి జిల్లా యూత్ అధ్యక్షులు యాదయ్య ఆందోల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బస వరాజ్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ బస వరాజ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్, మండల అధ్యక్షురాలు పుష్పలత, యాదయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
సోమవారం | 18 నవంబర్ 2024 | www.navatelangana.com

## తూప్రాన్ ఆడపడుచుకు దక్కిన అరుదైన గౌరవం

• మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ ముద్దుబిడ్డ, ప్రజాయుద్ధ నౌక, ప్రజావా గ్గేయకారుడు గద్దర్ కుమార్తె వెన్నెలని తెలంగాణ సాం స్కృతిక శాఖ సారథిగా ఎంపిక చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి మున్సిపల్ చైర్మెన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఆడబిడ్డను సాంస్కృతిక శాఖకు సారథిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గద్దర్ తెలంగాణ, ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదారన్నారు. తెలంగాణ ప్రజా గోసను, భాషను, యాసను, విశ్వవ్యాప్తం చేశారని, ఆయన గౌరవార్థం కుమార్తె వెన్నెలకు తెలంగాణ సాంస్కృతిక శాఖ తొలి మహిళా సారథిగా ప్రకటించి చరిత్రలో నిలిపారన్నారు. ఈ గౌరవం తెలంగాణ ఆడపడు చులందరికీ ఆదర్శప్రాయమన్నారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే అనేక మంది మహిళలకు రాబోయే కాలంలో మరిన్ని అవకా శాలు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి వెన్నెలకి మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల ఫిర్యాదులకు స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలలో వాటర్ ట్యాంకులు, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చి గడ్డి పెరిగిపోతుందని, వాటిని తొలగించాలని పలు వార్డుల ప్రజలు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణకు ఫిర్యాదు చేశారు. గడ్డి వేపుగా పెరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని కాలనీవాసులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ స్పందించి వేపుగా పెరిగిన పిచ్చి గడ్డిని విద్యుత్ శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తున్నారని కొల్గుర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నేత తంగేళ్ళపల్లి ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొల్గుర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. ఈ గ్రామానికి బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కొల్గుర్ గ్రామంలో సర్పంచ్ ఎంపీటీసీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలనకు ప్రజలు బ్రమరథం పడుతున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా రమేష్ గుప్తా



నవతెలంగాణ-చేర్యాల

ఆర్యవైశ్య మండల సభ్యుల సమావేశం ఆదివారం మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి ఆధ్వర్యంలో మండల (రూరల్) అధ్యక్షుడిగా మండల పరిధిలోని కడవేరుగు గ్రామానికి చెందిన తాళ్లపల్లి రమేష్ గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోమండలంలోని ఆర్యవైశ్య చేర్యాల పట్టణ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఉప్పల నాగరాజు, మంచాల అంజనేయులు, రవీందర్, సిద్ధి లింగం, నారాయణ, వీర మల్లయ్య జిల్లా వెంకటేశం, మోట మారిర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మునిగడప పెద్ద యాదయ్య(66) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి యువసేన బృందం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మర్కుక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి. బాలకృష్ణ, చిగురుపల్లి నాగరాజు, లక్ష్మణ్, మంగి కిషన్, ఊలె యాదగిరి, మల్లయ్య, కొండని నర్సింలు, శర్దని స్వామి శర్దని శేఖర్ తదితరులున్నారు.

మునిగడ యాదయ్య (66) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని మర్కుక్ మాజీ ఎంపీపీ తాండ పాండుగౌడ్ పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కొండనోళ్ల నర్సయ్య, గిద్దల బిక్షపతి, శర్ధని స్వామి, కర్ణాకర్, తదితరులున్నారు.

## సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బూసి రెడ్డి నరోత్తం రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఆదివారం అక్షాపూర్ గ్రామానికి వెళ్లి సీనియర్ జర్నలిస్ట్ నరోత్తం రెడ్డిని పరామర్శించి మరణించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మృతుడు మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంతకుముందు ఇదే మండలానికి చెందిన ఎస్ ఎస్ ఛానల్ జర్నలిస్ట్ కృష్ణ తల్లి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు వెంకటేశం, బిక్షపతి నాయక్, నాయకులు గోవిందారం రవి, పెంబర్తిఅనిల్, కుమార్, అప్పల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-రాయపోల్ ఫైల్

బాధిత కుటుంబానికి బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సూరంపల్లి మాల కుల సంఘం సభ్యులు. ఆదివారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో బైండ్ల నర్సింలు ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన బైండ్ల నర్సింలు ఆరు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. నర్సింలు భార్య స్వరూప కుమారుడు భానుప్రసాద్ లను పరామర్శించి మా వంతు సహకారంగా 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లం రాజేష్, శేఖర్, బైండ్ల శ్రీకాంత్, బొల్లం రాజేష్ కుమార్, బొల్లం రాజేందర్, బొల్లం అశోక్, నిరుడు రవి, కంతం బాల నర్స్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాయపోల్

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బైండ్ల నర్సింలు కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ అయ్యగారి నర్సింలు సహకారంతో ఆర్థిక సాయం చేసి ఆదుకోవడం జరిగిందని సూరంపల్లి మాజీ ఎంపీటీసీ భీమయ్య గారి సత్యం అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో బైండ్ల నర్సింలు ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింలు ఆరు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. నర్సింలు భార్య స్వరూప కుమారుడు భానుప్రసాద్ లను పరామర్శించి సూరంపల్లి తాజా మాజీ సర్పంచ్ అయ్యగారి నర్సింలు సహకారంతో ఐదువేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాములపర్తి రామచంద్రం, చంద్రం, అనిల్, పంజాల బాల్ నర్సా గౌడ్, బండి నర్సింలు, బైండ్ల దశరథం, బైండ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గుండమన్న గుడికి గుర్తింపు ఏది!



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ అంటేనే చరిత్ర. తెరిచి చూస్తే గతమంతా పూర్వవైభవమే, ఆదిమానవుల కాలం నుంచి చాళుక్యులు, కాకతీయులు, నిజాం రాజుల దాకా ఈ నేల అణువణవు అత్యద్భుతం. ప్రతి నిర్మాణం అపురూపం. ఉమ్మడి జిల్లాలో ప్రధాన రహదారుల పక్కనే ఎన్నో పురాతనమైన గుళ్ళు గోపురాలు కనిపిస్తూ శిథిలావస్థకు చేరుతూ రహదారులను వెక్కిరించే దశలో ఉన్నాయనుకుంటూ వెళ్లిపోవడమే తప్ప ఆదరించి పునర్నిర్మాణాలు చేపట్టి పూర్వ వైభవం తేవడానికి ఏ ఒక్కరు ముందుకు రాకపోవడం శోచనీయం. అతి పురాతనమైన దేవాలయాల్లో ఇది ఒకటి. మండల కేంద్రం నుంచి శివంపేటకు వెళ్లే రహదారి పక్కన అత్యంత చారిత్రాత్మకమైన, ప్రాచీనమైన, జనం పిలువబడే గుండమన్న గుడి ఉంది. ఈ దేవాలయం హిందూ దేవాలయంగా పిలవబడతారు. క్రీస్తు శకం 7, 8 శతాబ్దాల్లో రాష్ట్ర కూటముల పాలనలో పూర్తిగా రాతి కడీలతో తొందరగ 20 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఈ ఆలయం నేటికీ చూపర్లకు విభ్రాంతి గొలుపుతుంది. ఈ గుడికి ఇరువైపులా శంకరుని ప్రతిమలు మధ్యలో లింగాకార ప్రతిమలు, పైన లింగము ప్రతిష్ఠించి ఉంది. ముందర శివలింగం ఇరువైపులా మూర్తిభవించిన మహిళా మణుల రూపంలో శంకరుని రూపంలో విగ్రహాలు, చూసేవారికి కనువిందు చేస్తున్నాయి. ఈ దేవాలయ నిర్మాణానికి వాడిన రాతి కడీలు తయారీ శైలి దేశంలో అక్కడక్కడ పురాతన గుళ్ళలో కనిపిస్తూనే ఉన్నాయి. దొంగలు గుప్తనిధుల కొరకు చుట్టుపక్కల తవ్వకాలు జరిపిన నేపథ్యంలో 1997 వ సంవత్సరంలో రెండు శివలింగాలు చోరీకి గురి అయినట్లు గ్రామ పెద్దలు చెబుతుంటారు. ఇది చాలా పూర్వీకుల కాలం నాటిది. దీనికి పూజారులుగా వీరశైవ లింగాయత్తులు పురోహితులుగా వ్యవహరించే వారని వెల్దుర్తి గ్రామ వాస్తవ్యుడు అడివి అప్ప పంతులు తెలిపారు. వీటి దేవాలయాలకు ఆదరణ లేక ప్రతి ఏటా శివరాత్రికి, నాగుల చవితికి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుందన్నారు. పురాతన ఆలయం అభివృద్ధికి నోచుకుంటే ఈ ప్రాంతానికి, మండలానికి మరింత గుర్తింపు తెచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించి ఆలయ పునర్నిర్మాణం చేపడితే రోజు రోజు ధూప దీప నైవేద్యం ఆచరిస్తే భక్తులకు కొంగుబంగారంగా విరజిల్లుతుందన్నారు.

## 13వ వార్డులో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం

• మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలోని 13వ వార్డులో నూతన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారం, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక చొరవతో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, ఎస్డీఎఫ్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో భాగంగానే 13వ వార్డులో ప్రజల సౌకర్యార్థం కౌన్సిల్ ప్రథమ విధిగా భావిస్తూ, తూప్రాన్ పట్టణ అతి పురాతనమైన రోడ్డు అయినా మార్కెట్ గల్లీలోని కాలనీ వాసులను ఒప్పించి మెప్పించి, రోడ్ వైడెనింగ్ పనులను పూర్తిచేశారన్నారు. నూతన సీసీ రోడ్ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, బాణాపురం రాజు, కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, బొల్లు నాగులు, నాగరాజు గౌడ్, చిట్టిమిల అనిల్, ఉమర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

• ప్రధాన కార్యదర్శిగా విద్యాసాగర్ , ఉపాధ్యక్షులుగా వేణుగోపాలస్వామి





నవతెలంగాణ-మనోహరాబాద్

మెదక్ జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శిగా తూప్రాన్‌కు చెందిన చూర్ణం విద్యాసాగర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మెదక్ జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారుల ఎన్నిక నిర్వహించారు. ఎన్నికలలలో మెదక్ జిల్లా రిటైర్డ్ పోలీస్ అధ్యక్షుడు కానుగు రాజశేఖర్ రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ జనరల్ సెక్రెటరీగా విద్యాసాగర్ రిటైర్డ్ ఎస్ఐలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు రాష్ట్ర పోలీస్ సంఘం వైస్ ప్రెసిడెంట్, రిటైర్డ్ సీఐ వేణుగోపాల స్వామి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎల్లయ్యఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నందుకు జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారులు అందరికీ ధన్య వాదాలు తెలిపారు. రిటైర్డ్ పోలీస్ అధికారులు సమస్యల గురించి తమ శాయశక్తుల సహాయం అందిస్తామన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుదాం

• మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోజా గిరి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సనాతన ధర్మాన్ని మన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన వివరించారు. కార్తీక పౌర్ణమి విశిష్టత గురిం చి శివ కేశవులకు కార్తీకమాసం ఎంతో ప్రీతి ప్రాతమైనదని ఆయన వివరించారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాన్నారు. మాణిక్ ప్రభు మందిరంలో కార్తీక దీపోత్సవం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్, పాఠశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదిగారి గంగాధర్, క్రాంతి లాల్, శిశు మందిర్ ప్రబంధ కారిని సభ్యులు జంగం రాఘవులు, పున్నయ్య, రవి వర్మ, బుగుడాల సాయిలు, శ్రావణ్, శైలేష్, ఆనంద్, కుమార్, అధిక సంఖ్యలో స్వయం సేవకులు విద్యార్థులు, పాల్గొన్నారు.


## శాసనమండలి వైస్ చైర్మెన్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన శాసనమండలి వైస్ చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను ఆదివారం మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాశబోయిన దయాకర్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సదాశివగౌడ్, సాయ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వైస్ చైర్మెన్‌కు బొకే అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మెన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులు చాలా వెనుకబడి ఉన్నారని వారి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా ఎదగవలసిన అవసరం ఉందన్నారు. రాజకీయాలలో ముదిరాజులకు సరైన స్థానం దక్కడం లేదన్నారు. రాజకీయంగా ముదిరాజులు ముందుకు వచ్చి జాతి కోసం పోరాటాలు చేయాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



(ఫైల్)

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివయ్య పల్లి గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. శంకరంపేట ఎస్సై శంకర్ తెలిపిన వివరాలు ప్రకారం మూసాపేట గ్రామానికి చెందిన రైతు కురుమగొల్ల బీరప్ప (40) తాను పండించిన వరి ధాన్యాన్ని శివయ్యపల్లి గ్రామ సమీపంలోని రైస్ మిల్లులో విక్రయించడానికి వెళ్ళాడు. బీరప్పకు చెందిన సొంత ట్రాక్టర్‌లో అతని స్నేహితుడు దేవయ్యతోపాటు ధాన్యం తీసుకొని వెళ్లారని పేర్కొన్నారు. తిరుగు ప్రయాణంలో కోలకొండ దేవయ్య, గోసాయిపల్లి వీరయ్యలు మద్యం తాగి నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడపడంతో ట్రాక్టర్‌పై నుంచి బీరప్ప కింద పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బీరప్ప భార్య మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

## పాత కక్షలతో దాడి, ఒకరి మృతి



నవతెలంగాణ-మనోహరాబాద్

పాత కక్షలతో దాడి చేసిన ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన కాళ్లకల్ గ్రామంలో జరిగింది. పోలీసులకు అందిన ఫిర్యాదు ప్రకారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళ్ళకల్ గ్రామ పరిధిలో శనివారం రాత్రి సమయంలో ప్రమోద్ పాశ్వాన్ ను హత్య చేసినట్లుగా ఆదివారం ఉదయం పుట్ట నరేష్ ఫిర్యాదు చేశారు. ప్రమోద్ పాశ్వాన్ ఆరు నెలలుగా కాలకల్ గ్రామంలో శ్రీరామ్ పండరి ఇంటిని నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. అదే ఇంటిలో హత్యకు గురైన ప్రమోద్ పాశ్వాన్, బిట్టు అనే వ్యక్తి, అతని భార్య అదే ఇంటిలో ఉంటూ ఇంటి నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. పాత కక్షల కారణంగా బిట్టు శనివారం రాత్రి ప్రమోద్ పాశ్వ తలపై కట్టెతో కొట్టగా తలకు బలమైన గాయమైచనిపోయాడని పుట్ట నరేష్ తన ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ మేరకు మేరకు మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ- రాయపోల్

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఉషనగళ్ల రాములు (56) వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తుంటాడు. వ్యవసాయం, కుటుంబ అవసరాలు అలాగే కుమారుడి అనారోగ్యం కోసం చేసిన అప్పుల భారం అధికమవడంతో అవి తీర్చే మార్గం కనబడక తరచూ మదనపడుతుండేవాడు. శనివారం రాత్రి 10:00 గంటల సమయంలో కుటుంబ సభ్యులతో భోజనం చేసి అందరూ నిద్రపోయిన తర్వాత జీవితం పై విరక్తిచెంది ఇంటి ముందు ఉన్న మామిడి చెట్టుకు ఉరివేసుకున్నాడు. తెల్లవారుజామున 3:30 గంటలకు భార్య పోచవ్వ బయటకు వచ్చి చూసేసరికి రాములు మామిడి చెట్టుకు వేలాడుతున్నాడు. వెంటనే కుమారుడిని కుటుంబ సభ్యులను ఇరుగుపొరుగు వారిని పిలిచి చెట్టు నుంచి కిందకు తీసి వెంటనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు రాములు అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు రాములు భార్య పోచవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి తెలిపారు.

## దుర్గామాతను దర్శించుకున్న పీసీసీ అధికార ప్రతినిధి



నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పీసీసీ అధికార ప్రతినిధి ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ల రాజి రెడ్డి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రూ.3లక్షల 50 వేలతో షెడ్డు నిర్మించడం జరిగిం దన్నారు. చేర్యాల నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతో షాలతో ఉండాలని, ఈ ప్రాంత వాసులంతా సనాత ధర్మంలో భాగంగా పూజించబడుతున్న గ్రామదేవతలను ఎల్లవేళలా పూజించేలా మనమందరం కృషి చేయాలని కోరారు.కౌన్సిలర్ ఉడుముల ఇన్నమ్మ భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ కాటం మల్లేశం, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి. కాజా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గయ్య పొన్నం, పొన్నం వెంకటేష్ గౌడ్, తుమ్మలపల్లి శ్రీనివాస్, తాటిపాముల పరశురాములు, బుట్టి యాదగిరి, ఎలుగల దుర్గయ్య, పాల్గొన్నారు.

## సాంస్కృతిక చైర్ పర్సన్ వెన్నెలకు హార్దిక శుభాకాంక్షలు

• కాంగ్రెస్ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్



నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్‌గా తూప్రాన్ ముద్దు బిడ్డ గద్దర్ కూతురు గుమ్మడి వెన్నెలను నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్య రాజ్ మాట్లాడుతూ వెన్నెల నియామకానికి సహకరించిన సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ తూప్రాన్ పుట్టిన ప్రాంతం కావడంతో తూప్రాన్ మండలానికి ఎంతో గర్వకారణమని, ప్రత్యేక గుర్తింపు వచ్చిందని , తూప్రాన్ మండల ప్రజలంతా ఆనందడోలికల్లో మునిగి తేలుతున్నారన్నారు. వెన్నెలకు చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-తొగుట

2008-2009 విద్య సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం మండలంలోని ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ ఏడాదిలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఒకరికొకరు కుశల, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బోధిం చిన ఉపాధ్యాయులచే కలిసి రోజంతా ఉల్లాసంగా, సరదాగా గడిపారు. ఆట పాటలచే స్నేహితుల సాన్నిహిత్యాన్ని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల్లో ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్లో ఎస్సైగా ఎంపికైన సాయి ప్రసాదును ఉపాధ్యాయులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తీగల సత్యనారాయణ గౌడ్, సోమ నాగిరెడ్డి, పరపాటకంను అంజిరెడ్డి, తాతిరెడ్డి హనుమా రెడ్డి లను శాలువాతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు.

## ఎంపీని కలిసిన కర్కపట్ల గ్రామస్థులు



నవతెలంగాణ-మర్కుక్

కర్కపట్ల గ్రామస్తులు ఆదివారం హైదారాబాద్‌లో మెదక్ ఎంపీ రఘునందన్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి అధ్వర్యంలో ఎంపీకి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతోబ సన్మానించారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలోని పురాతన దేవాలయం మత్తడి మైసమ్మ దేవాలయం భూమి 2 ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతుందని, గతంలో ప్రభుత్వం ఇండస్ట్రియల్ కారిడార్ కోసం గ్రామంలోని భూములను సేకరించి రెండు ఎకరాల భూమి మత్తడి మైసమ్మ కోసం కేటాయించడం జరిగిందన్నారు. జోడస్ కంపెనీ వారు అక్రమంగా ముత్తడి మైసమ్మ దేవాలయంలో కంపెనీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఆ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి గ్రామస్థులకు న్యాయం చేయాలని ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి, మర్కుక్ మండల బీజేపీ అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి, శ్రీశైలం, రాళ్ల బండి బాలకృష్ణ , పంజామధు, సాయికిరణ్, మహేందర్, ఉదయ్, బైరగోని నర్సింలు, మధు, నర్సింలు, కర్కపట్ల గ్రామస్థులు తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
సోమవారం | 18 నవంబర్ 2024 | www.navatelangana.com

## వరి కొయ్యలను పొలంలో కాల్చొద్దు



**-జిల్లా వ్యవసాయ అధికారి రాధిక**

**నవతెలంగాణ-సిద్ధిపేట/సిద్ధిపేటకలెక్టరేట్**

యాసంగి పంట సాగుకు సిద్ధమవుతున్న రైతులు ప్రస్తుతం కోసిన వరి కొయ్యలను పొలంలోనే కాలుస్తున్నారని, అలా చేయడం వల్ల నేలా సారం కోల్పోతుందని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ రైతులు వరి కొయ్యలను కాల్చడం ద్వార వాతావరణం కాలుష్యం కావడంతో పాటు, భూసారం తగ్గడం, ముఖ్యంగా వరిపంటకు మేలు చేసే మిత్ర పురుగులు మరణించి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. సాగుకు సిద్ధమయ్యే రైతులు వరికొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియ దున్నడం ద్వార అది సేంద్రీయ ఎరువుగా మారి, పంట దిగుబడి పెరుగుతుందన్నారు. పొలం దున్నే ముందు సింగిల్ సూపర్ ఫాస్పెట్ పొలంలో చల్లితే కొయ్యలు త్వరగా కుళ్లిపోయి ఎరువుగా మారుతుందన్నారు. తద్వార రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చన్నారు. వరి కోసిన అనంతరం వరి కొయ్యలను తగలబెట్టడం మంచి పద్ధతి కాదని రైతులకు సూచించారు. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోయి భూమిలో ఉండే సహజసిద్ధమైన నత్రజని, ఫాస్పరస్, పోషకాలు తగ్గి, రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు.

## పద్మశాలి చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**నవతెలంగాణ-సిద్ధిపేట**

పద్మశాల చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించి, కార్మికులకు ఇండ్లు మంజూరు చేయాలని చేనేత కార్మిక నాయకుడు ధ్యానపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 50 ఏండ్లు నిండిన పేద చేనేత కార్మికులకు పించాన్ మంజూరు చేయలని, కార్మికుల కుటుంబానికి ఉపాధి లేక చిరు వ్యాపారం చేసుకోమటకు రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందించాలని, ఎవరైన చనిపోతే ఆ కుటుంబానికి ప్రభుత్వం రూ.2 లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని, ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న మహిళలకు పని చూపించాలని, చదువుకున్న నిరుపేద చేనేత కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. మంత్రి కొండా సురేఖ పద్మశాలీల సమస్యలు పరిష్కారానికి తనవంతుగా సహకారం చేయాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-సిద్ధిపేట**

సిద్ధిపేట పట్టణంలోని పలు వివాహాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి భవిష్యత్ జీవితం ఆనందంగా సాగాలంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న ఎమ్మార్పీఎస్ సమావేశం



**నవతెలంగాణ-గజ్వేల్**

ఈ నెల 19న ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాజ్ కృష్ణ తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సంస్థ నిర్మాణం చేపట్టడానికి నూతన కార్యవర్గం ఏర్పాటు గురించి తెలిపారు. గజ్వేల్ పట్టణంలో కోలాభిరామ్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు అని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగ విద్యార్థులు కేవలం అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తావన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకాష్, రాజు, పవన్ కళ్యాణ్, రమేష్, ఆంజనేయులు, మహేష్, ప్రశాంత్, శాంతి కుమార్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నవతెలంగాణ-తొగుట**

గజ్వేల్ మండలం దిలాల్‌పూర్ గ్రామంలో తొగుట మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కొంగరి సాయి, శ్రావణి వివాహానికి హాజరై నూతన వధూవరులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ అధ్యక్షులు అక్కం స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి తదితరులు ఉన్నారు.

## నిరుపేద మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు గ్రామ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన దేవులపల్లి (కట్ట) బాలయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం నిరుపేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న నంగునూరు గ్రామ తాజా, మాజీ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి 50 కిలోల బియ్యాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో కుల అధ్యక్షుడు దేవులపల్లి పెరమణి యాదయ్య, దేవులపల్లి కనకయ్య, దేవులపల్లి నర్సింగరావు, దేవులపల్లి గణేశ్, దేవులపల్లి బాలరాజు, దేవులపల్లి పెద్ద సిద్దయ్య, దేవులపల్లి చిన్న సిద్దయ్య, దేవులపల్లి భూమయ్య, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు**



**నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్**

పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంకచందు అన్నారు. మండలంలోని తోటపల్లి, కుచనపల్లి, గాంధీనగర్, పందిళ్ళ, పొట్లపల్లి, మడద, పోతారం ఎస్, మహమ్మదాపూర్, వంగ రామయ్యపల్లి, మీర్జాపూర్ గ్రామాల్లో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రూ.8 లక్షల 35వేలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పంపర సంపత్, దానవేణి రమేష్, మామిడి రాజు, అలువోజు కుమారస్వామి, గాలిపల్లి శ్రీనివాస్, రణధీర్, కమలహాసన్ , సంఘ శ్రీధర్, పోతుగంటి బాలయ్య, బండెల హరీష్, వేల్పుల సంపత్, జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.



# విచ్చలవిడిగా దోపిడీ..!

**నవతెలంగాణ-బెజ్జంకి**

కాంగ్రెస్ నాయకుడినంటూ ఓ వ్యక్తి అక్రమ ఇసుక రవాణకు తెరలేపి మాముళ్లతో దోపిడీ పాల్పడుతున్నట్లు ఇసుక రవాణ ట్రాక్టర్ల యాజమానులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక తహసీల్దార్ వ్యవహరించే తీరు వల్ల ప్రకృతి ప్రసాదించిన ఇసుక వనరు ఇష్టారీతిన దోపిడీకి గురవుతోందని, సామాన్యుల అవసరాల పేరునా ఇసుకను మండలేతర ప్రాంతాలకు కాంగ్రెస్ నాయకుడు తరలించి అక్రమార్జనకు పాల్పడడం విశేషం.

> గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు బిర్యాని తిన్నారు. అధికారం లేకా పదేళ్ల ఉపవాసమున్నాం. ఇప్పుడు మా పార్టీ అధికారంలోకి వచ్చింది. మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు అంతా మావాళ్లే. ఇప్పుడు మా సమయం వచ్చింది. ఎదైనా దోపిడీ చేసుడే. మేం చెప్పిందే వేదం, మేం చేసేదే శాసనం. ప్రజలు ఏమి చేయరూ..ఏ అధికారులు ఏమి చేయరూ..అధికారులు ఏమైనా చేస్తామని అత్యుత్సహం ప్రదర్శిస్తే మా తడఖా ఎంటో చూపిస్తాం. మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం ఉన్నన్ని రోజులు మా ఇష్టారీతిన దోపిడీ చేస్తాం. మమ్మల్నీ అడ్డుకునే వారు లేరు. అడ్డుకునేందుకు ప్రయత్నించే ప్రజలు, అధికారులు మనుగడ సాధించరు. ఇది మండలంలో కాంగ్రెస్ పార్టీ తీరు..వ్యవహారణ.

### అభివృద్ధి మర్చి..దోపిడీకి పాల్పడుతూ..

మండలంలో ప్రజా సమస్యలు, అభివృద్ధిని మర్చి అక్రమ అర్జానే పరమావిగా మండల కాంగ్రెస్ దోపిడీకి పాల్పడుతోందని పలువురు బాహటంగానే చెబుతున్నారు.

### వసూల్ రూ. 2500..చెల్లింపు రూ. 1600

మోయతుమ్మెద వాగు నుంచి మండలంలో అయా గ్రామాల దూరానికి అనుగుణంగా ట్రాక్టర్ అక్రమ ఇసుక రవాణకు కాంగ్రెస్ నాయకుడు ధర నిర్ణయించినట్లు సమాచారం. తాను అదేశించిన సామాన్యులకే ఇసుక రవాణ చేయాలని అతిక్రమిస్తే అధికారుల అండతో కేసులు నమోదు చేయించి ట్రాక్టర్లు నుడువకుండా చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడని సమాచారం. బెజ్జంకి గ్రామానికి రూ.2500, గుండారం రూ.3500, బేగంపేట గ్రామానికి రూ.4000 కాంగ్రెస్ నాయకుడు వసూలు చేసి ట్రాక్టర్ల యాజమానులకు రూ.1600, రూ.2200, రూ.2500 చెల్లింపులు చేసి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నట్లు ట్రాక్టర్ల యాజమానులు చెబుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే మంత్రి, ఎమ్మెల్యే, మండల ప్రధాన అధికారులకు మామూళ్లు ముట్టజెప్పాలని బెదిరిస్తున్నాడని అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో అవసరాల మేరకు ఇసుక రవాణ చేసి జీవనం సాగించామని, ఇప్పుడు ట్రాక్టర్ల యాజమానులను బెదిరింపులకు గురిచేసి శ్రమ దోపిడీతో అక్రమార్జకు పాల్పడడం సిగ్గుచేటని అసహనం వ్యక్తం చేశారు. మండల అధికారుల బదిలీతోనే ఇసుక దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని జిల్లా ప్రధాన అధికారులను పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

### కోవర్టుగా వ్యవహరించి..నేడు అక్రమాలు

గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులు కోవర్టుగా వ్యవహరించి, నేడు బీఆర్ఎస్ నాయకుల కనుసన్నులోనే అక్రమాలకు పాల్పడుతున్నాడని పూర్వపు కాంగ్రెస్ నాయకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తన స్వార్థం కోసం మండల కాంగ్రెస్‌లో విభేదాలు సృష్టించి నేడు అక్రమాలకు పాల్పడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని, స్థానిక సంస్థల్లో దోపిడీ వ్యవహారం పార్టీకి నిఖచ్చితంగా దెబ్బతీస్తుందని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు. దోపిడీలో మంత్రి, ఎమ్మెల్యే, మండల అధికారులకు భాగాస్వామ్యముందని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారని, ఎన్నో ఆశలతో గెలిపించుకున్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకతకు పూర్తి బాధ్యుడని చేతులేత్తేస్తున్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పుంజుకునే అవకాశాలున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ సెలవునా..ఇసుక రవాణ

అధికారుల అనుమతుల పేరునా అక్రమ ఇసుక రవాణకు తేరలేపిన కాంగ్రెస్ నాయకుడు ప్రభుత్వ సెలవునా అనుమతులున్నాయని ఇసుక రవాణకు పాల్పడడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ నాయకుడినంటూ ప్రభుత్వ సెలవునా ఇసుక రవాణ సాగిస్తుండడం..అధికారుల అనుమతుల పేరునా బాహాటంగా ఇసుక దోపిడీకి పాల్పడుతుండడంతో ఇసుక అక్రమ రవాణలో మంత్రి, ఎమ్మెల్యే, మండల అధికారులు మామూళ్ల మత్తులో బాగాస్వామ్యులయ్యారనే విమర్శలు ప్రజల్లో, ఇతర రాజకీయ పార్టీల నాయకుల్లో తలేత్తాయి. తలెత్తిన విమర్శలకు దీటుగా అధికారులు తమ చిత్త శుద్ధిని నిరుపించుకోవాలని, లేనిపక్షంలో మామూళ్లతో అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో మరింత బలపడనున్నాయని అయా రాజకీయ నాయకులు హెచ్చరికలు చేశారు.

### ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తాం



అధికారులు అనుమతులతోనే ఇసుక రవాణ సాగుతుందని అనుకుంటున్నాం. మంత్రి, ఎమ్మెల్యే పేరుతో అక్రమ ఇసుక రవాణ చేయడంవల్ల కాంగ్రెస్‌కి చెడ్డపేరు వస్తోంది. అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడం సరికాదు. ఇసుక అక్రమ రవాణపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తాను.

**-ముక్కీస రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, బెజ్జంకి.**

## జిల్లాలో ప్రశాంతంగా గ్రూపు-3 పరీక్ష

- పలు సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి







**నవతెలంగాణ-సిద్ధిపేట**

టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్ష ఆదివారం మొదటి రోజు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధలు పలు పరీక్షా సెంటర్‌లను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 37 పరీక్ష కేంద్రాల్లో 13401 మంది అభ్యర్థులను కేటాయించారు. ఉదయం పరీక్ష కేంద్రంలోకి 8:30 గంటల నుంచి అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతించారు. 9:30 గంటల వరకు మాత్రమే అనుమతించగా, సుమారుగా 35 మంది వరకు వివిధ పరీక్ష కేంద్రాల వద్ద ఆలస్యంగా రావడంతో పరీక్షా కేంద్రంలోకి అధికారులు అనుమతించలేదు. ఉదయం సేషన్‌లో 13,401 మందికి గాను 7421 మంది మాత్రమే హాజరయ్యారు. 5980 మంది గైరాజరయ్యారు. 55.35 శాతం హాజరయ్యారు. అలాగే 2వ పేపర్ మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పరీక్ష నిర్వహణ ఉంటుండగా అభ్యర్థులను మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. ఈ సేషన్‌లో 13401 మందికి గాను 7412 మంది హాజరు కాగా, 5989 మంది గైర్హాజరయ్యారు. 55.27 శాతం హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు సెక్షన్ 163 బీఎస్ఎస్ఎస్ (144 సెక్షన్) ను అమలుపరిచారు. జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. అభ్యర్థులు ఎవరు సెల్ ఫోన్లు, వాచీలు తదితర ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రంలోకి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ పరీక్ష సెంటర్ లను పరిశీలించారు.

### తూప్రాన్‌లో..

**నవతెలంగాణ-తూప్రాన్**

తూప్రాన్ మండలంలో మొదటి రోజు గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తహశీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం నిర్వహించిన గ్రూప్ 3 పరీక్షకు తూప్రాన్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లోని పరీక్షా కేంద్రాలను కలిపి 576 మంది అభ్యర్థులకు 40 శాతం అభ్యర్థులు మాత్రమే పరీక్షకు హాజరైనట్లు, 60 శాతం అభ్యర్థులు గైర్హాజరైనట్లుగా తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద స్క్రూటీని చేస్తూ, పక్కాగా పరీక్షలు జరిగేటట్లుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తూప్రాన్‌లో నలుగురు అభ్యర్థులు పరీక్షా సమయానికి నిమిషం ఆలస్యంగా రావడంతో, వారిని అధికారులు పరీక్షకు అనుమతించకుండా, తిరిగి వెనక్కి పంపించారు. మాస్ కాపీయింగ్ ఎక్కడ జరగలేదని తెలిపారు.గ్రూప్ 3 పరీక్షల జాయింట్ రూట్ ఆఫీసర్ మన్నే ప్రభుదాస్ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు.చీఫ్ సూపరిండెంట్ జగదీష్, డిపార్టెంటల్ ఆఫీసర్ విజయలక్ష్మి శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షల విధులు నిర్వహించారు.గ్రూప్ 3 పరీక్షా కేంద్రాల వద్ద తూప్రాన్ సీఐ రంగకృష్ణ , ఎస్సై శివానందం లు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా



**నవతెలంగాణ-చేర్యాల**

చేర్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న దుర్గామాత వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ అమ్మవారి దయ వల్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు బాగా పాండలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణంలో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కరుణాకర్, మేడిశెట్టి శ్రీధర్, మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం, నాగేశ్వరరావు, నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, జింకల పర్వతాలు యాదవ్, గదరాజు చందు, శివగారి అంజయ్య, కోతి దాసు, యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం



**మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విద్యాసాగర్ నియామకం**

**నవతెలంగాణ-తూప్రాన్**

మెదక్ జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చూర్ణం విద్యాసాగర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా రిటైర్డ్ పోలీస్ అధ్యక్షుడు కానుగు రాజశేఖర్ రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్, జనరల్ సెక్రెటరీగా విద్యాసాగర్ రిటైర్డ్ ఎస్ఐ, ట్రెజరర్‌గా రాజు (రిటైర్డ్ ఎస్ఐ),వైస్ ప్రెసిడెంట్ గా శంకర్ (రిటైర్డ్ ఎస్ఐ), జాయింట్ సెక్రటరీలుగా బి.కిషన్, హెడ్ కానిస్టేబుల్ పి.అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అస్లాం ఖాన్ రిటైర్డ్ ఎస్ఐ, ఏఎస్ఐ, పోచయ్య రిటైర్డ్ ఎస్ఐ, ఎగ్జిక్యూటివ్ బాడీ గౌరవాధ్యక్షుడు పి.పెంటయ్య రిటైర్డ్ ఎస్ఐలు ఎన్నికైనారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాలకిషన్,యాదగిరి, అనిల్ కుమార్,సత్యనారాయణ, రమేష్,కిషన్, రాజు, తదితరులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు రాష్ట్ర పోలీస్ సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీ వేణుగోపాల స్వామి రిటైర్డ్ సీఐ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య రిటైర్డ్ ఎస్ఐ నిర్వహించినారు. అధ్యక్షుడుగా ఎన్నికైన నేను నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా రిటైర్డ్ పోలీస్ అధికారులు అందరికీ ధన్యవాదములు.రిటైర్డ్ పోలీస్ అధికారులు సమస్యల గురించి నా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**నవతెలంగాణ-మద్దూరు**

మద్దూరు దూల్మిట మండలం లోని పలు గ్రామాలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక ఉపేందర్, ధర్మారం గ్రామానికి చెందిన రజినిలకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక ఉపేందర్, బొంగురం శేఖర్ రెడ్డి గ్రామ యూత్ అధ్యక్షులు కొత్తపల్లి బాపురాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గందె మల్లేశం, ఇమ్మడి పురుషోత్తం రెడ్డి, మేడిచెల్మి భాస్కర్, వంగపల్లి బిక్షపతి, రంగు రవి, నందనబోయిన గణేష్, గొర్ల బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.





## వరి కొయ్యాలను కాల్చి పర్యావరణానికి నష్టం చేయొద్దు

- దుబ్బాక ఏడీఏ కాంపాటి మల్లయ్య
- రాయపోల్ మండల వ్యవసాయ అధికారి రాసాల నరేష్





**నవతెలంగాణ-రాయపోల్**

వరి పంట పూర్తయిన తర్వాత రైతులు కొయ్యలను కాల్చివేస్తారు. దాని వలన పర్యావరణానికి ఎంతో నష్టం వాటిల్లుతుందని దుబ్బాక ఏడీఏ కాంపాటి మల్లయ్య అన్నారు. ఆయన వరి కోయ్యలను కాల్చడం వల్ల జరిగే నష్టాలను వివరించారు.దుబ్బాక డివిజన్ లో గల దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి, దౌల్తాబాద్, తొగుట మండలాలకు సంబంధించిన రైతులకు పలు సూచనలు చేశారు. మన రైతులు చాలామంది వరి పంట కోసిన తర్వాత, వరి మొదళ్ళను (కోయ్యలను ) కాలబెడుతున్నారు. ఇది చాల పెద్ద తప్పిదం. ఎందుకంటే ఇలా వరి మోదళ్లను కాలబెట్టడం వలన భూమిలో ఉండే వివిధ రకాల కోట్లనుకోట్ల సూక్ష్మజీవులు, కాలిపోయి నశిం చబడతాయి. సూక్ష్మజీవులు వలన 1)భూమిని సారవంతం చేయు టలో తోడ్పడతాయి. 2)మొక్కల కు అన్ని రకాల పోషక పదార్థాలు అందించడంలో తోడ్పడతాయి.3) మొక్కల వ్యర్థాలు, సేంద్రియ పదార్థాలు భూమిలో కుళ్ళుటకు తోడ్పడుతాయి.4) భూమిలో ఉదజని సూచిక తటస్థంగా ఉంచి అన్ని రకాల పంటలు పండుటకు తోడ్పడతాయి.5) భూమిని గుల్లగా మార్చి నీరు, గాలి పట్టి ఉంచి మొక్కలకు అందిస్తాయి.6) మనం రసాయన ఏరువులు భూమిలో వేసినప్పుడు అవి మొక్క తీసుకునే రూపంలో మార్చుటకు ఈ సూక్ష్మజీవులు తోడ్పడతాయి .7) నేలలు చౌడు భూములు కాకుండా ఈ సూక్ష్మజీవులు కాపాడుతాయి. 8)ఈ సూక్ష్మజీవులు పంటపై చీడపీడలు రాకుండా కాపాడతాయి. ఒకసారి వరి పొలాన్ని కాలబెడితే, వ్యవసాయం పాతిక సంవత్సరాలు వెనుక పోతుందని గుర్తుం చుకోండి. మనం ఇట్లాగే వరి మొదల్లు (కొయ్యలు) కాల్చుకుంటే చివరకు నేలలు, పంటలు పండించ రాకుండా నిస్సారమైపోతాయి. ఇంత మంచి చేసే సూక్ష్మజీవులను, కాలబెట్టుకొని చంపవద్దని వాటిని సాదుకోవాలని రైతులకు మనవి చేస్తున్నాం.

## మండల్ కమీషన్ వ్యతిరేఖ శక్తులే సమగ్ర కులగణనను వ్యతిరేకిస్తున్నాయి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు



**నవతెలంగాణ-రాయపోల్**

నాటి మండల్ కమిషన్ వ్యతిరేక శక్తులే నేడు సమగ్ర కుల గణనను వ్యతిరేకిస్తున్నాయి. ఆధిపత్య కులాల రాజకీయ పార్టీల ద్వంద నీతిని ఎండగట్టి బీసీ కులాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీసీ-ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందుకు బీసీ కులాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటే, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "సమగ్ర కుల గణన" ద్వారా బీసీ కులాల ప్రజల జనాభా లెక్కలు బయటకు వస్తుంది.అప్పుడు అన్ని రంగాల్లో బీసీ కులాల ప్రజలకు రావాల్సిన న్యాయబద్ధమైన సమాన వాటా సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్న తమ ఉద్యమించే అవకాశం ఏర్పడుతుంది. ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీల్లో పనిచేసే బిసి కులాల నాయకుల రాజకీయ బానిసత్వానికి వ్యతిరేకంగా బిసి కులాల విద్యావంతులైన యువత ఉద్యమించాలి. "సమగ్ర కుల గనణ" విషయంలో తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్, బీజేపీ ద్వంద్వ నీతిని బిసి కులాల ప్రజలు గమనించాలి. బీజేపీ తమ కేంద్ర నాయకత్వ ఆదేశానుసారంగా వ్యతిరేకిస్తున్నారు. బీఆర్ఎస్ తరువాత స్థానాన్ని తెలంగాణ ప్రజలు అందులోనూ ముఖ్యంగా బీసీ కులాల ప్రజలు బీజేపీకి ఇస్తే "సమగ్ర కుల గనణ" విషయంలో సంపూర్ణ మద్దతు ఇవ్వకపోగా సమగ్ర కుల గనణతో ఒరిగేది ఏంటని ఒక బిసిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించడం శోచనీయం.. షెడ్యూల్డ్ కులాల వారు ఎస్సీ 19.65 శాతం, షెడ్యూల్డ్ తెగలవారు ఎస్టీ 1.68 శాతం ఉన్నారు. దేశంలో ఇప్పటి వరకు రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీల విషయంలో పూర్తిగా కులం ప్రాతిపదికగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. చరిత్రలో మొదటిసారి కులంతో సంబంధం లేకుండా పేదరికం ప్రాతిపదికగా ఆధిపత్య కులాలకు చెందిన ప్రజలకు, ఎస్టీల కంటే ఎక్కువగా 10 శాతం రిజర్వేషన్ కల్పించింది బీజేపీ ప్రభుత్వం. ఈడబ్ల్యుఎస్( ఎకనామికల్ వీకర్ సెక్షన్స్) రిజర్వేషన్ అంటున్నారు. ఈడబ్ల్యుఎస్ గా పిలిచే ఈ ఆధిపత్య కులాల రిజర్వేషన్ ఎప్పుడైతే కేంద్ర బీజేపీ ప్రభుత్వంతోపాటు ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీలు పాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్‌లో చట్టం రావడమే అలస్యం వెంటనే ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ అమలు చేశారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను స్వాగతించిన వామపక్ష పార్టీలు ముఖ్యంగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు వారి పార్టీ పత్రికల్లో తెలుగు, ఇంగ్లీష్‌లో పెద్ద ఎత్తున వ్యాసాలు రాశారు. ఒక్క తమిళ పార్టీలు తప్ప ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీలతో పాటు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజకీయ భావజాలం పునాదిగా ఏర్పడిన బీఎస్పీ అయితే కేంద్ర ప్రభుత్వానికి కంటే ముందే ఉత్తర ప్రదేశ్‌లో ఆధిపత్య కులాలకు రిజర్వేషన్లు కల్పించడం గమనార్హం. తెలంగాణలో 5శాతం ఆధిపత్య కులాలకు 10శాతం రిజర్వేషన్ అమలవుతుంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, అమలు చేసిన ఈడబ్ల్యుఎస్ ఎకనామికల్ వీకర్ సెక్షన్ రిజర్వేషన్ అమలు పై కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో 5శాతం ఉన్న ఆధిపత్య కులాలకు 10శాతం రిజర్వేషన్ అమలు చేయడం తెలివి తక్కువ తనమని విమర్శించారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కులాల విద్యార్థులకు అన్యాయం వల్ల వేలాదిమంది బీసీ కులాల విద్యార్థులు తమ భావి భవిష్యత్తును.

### ప్రియమైన బిసి కులాల ప్రజలారా...!

నాటి మండల్ కమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా ఉద్యమించిన శక్తులే ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న "సమగ్ర కుల గనణను" అడ్డుకునేందుకు శక్తియుక్తులను ఉపయోగించే ప్రయత్నాలు చేస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ "సమగ్ర కుల గనణ" కు వ్యతిరేకం కావచ్చు ఇప్పుడు గత వైఖరికి భిన్నంగా దేశవ్యాప్తంగా "సమగ్ర కుల గనణ" చేపట్టాలని నిర్ణయించి దానికి అనుగుణంగా రాష్ట్రంలో సమగ్ర కుల గనణ, స్థానిక చట్టసభల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ముందుకొచ్చి నేపథ్యంలో స్వాగతించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సందర్భంగా బీసీ కులాల ప్రజలకు వ్యతిరేకంగా కుట్రలకు పాల్పడే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అదేవిధంగా దేశ జనాభాలో బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించాలని కోరుతూన్నాను.